విశాలాంధ్ర కృష్ణా జిల్లా

రేపు వికసిత్ భారత్‌పై సదస్సు

విశాలాంధ్ర-మచిలీపట్నం : భారతదేశం 2047 నాటికి స్వాతంత్రం సాధించిన వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చుటకు మార్గదర్శనం కోసం రూపొందించిన వికసిత్ భారత్ కార్యక్రమంలో యువత భాగస్వామ్యం పెంపొందించుట లక్ష్యంగా వికసిత్ భారత్ గురించి 11వ తేదీన ఉదయం 10:45కు రాజ్‌భవన్‌లో ఆన్‌లైన్ స్ట్రీమింగ్ ద్వారా ఏర్పాటు చేసిన సదస్సులో దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాల్గొని యువతకు, కళాశాల విద్యార్థులకు దిశా నిర్దేశం చేస్తారని, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, ఉన్నత విద్యామండలి ఉన్నత అధికారులు పాల్గొనే ఈ ప్రత్యేక కార్యక్రమానికి యూనివర్సిటీ అనుసంధాన కర్తగా వ్యవహరిస్తున్న కృష్ణా యూనివర్సిటీ కాలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ డీన్ డాక్టర్ డి.రామశేఖరరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణా యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ఆచార్య జి.జ్ఞానమని, రెక్టార్ ఆచార్య డి.సూర్య చంద్రరావు, రిజిస్ట్రార్ డాక్టర్ పి.వి.బ్రహ్మాచారి పాల్గొంటారని, ఆటానమస్ కళాశాల ప్రిన్సిపాల్స్ పాల్గొంటారని తెలిపారు. కృష్ణా విశ్వ విద్యాలయం అనుబంధ అంతర కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆన్‌లైన్ స్ట్రీమింగ్ ద్వారా ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు వీక్షించే ఏర్పాట్లు చేయాలని సంబంధిత కార్యక్రమం జియో టాగ్గింగ్ ఫోటోలను కృష్ణా యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో మరియు వికసిత్ భారత్ ప్రోగ్రాం కొరకు ఉద్దేశింపబడిన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని డాక్టర్ డి.రామశేఖరరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసి యువత దేశ పురోభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేలా చూడాలని కళాశాలల ప్రిన్సిపాల్స్‌ను యాజమాన్యాలను రామశేఖరరెడ్డి కోరారు.

లోక్ అదాలత్‌లో 424 కేసులు పరిష్కారం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ న్యాయస్థానంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో 424 కేసులుకు పరిష్కారం లభించినట్లు కోర్టు కానిస్టేబుల్స్ వెల్లడించారు. న్యాయమూర్తి పి.రాజన్ ఉదయ్‌ప్రకాష్ పర్యవేక్షణలో కూచిపూడి, ఘంటసాల, చల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్టి కేసులు 329, రాజీపడిన కేసులు 95 పరిష్కారమైనట్లు వివరించారు.

పెద్దు వెంకటరత్నంకు సీపీఐ నేతల పరామర్శ

విశాలాంధ్ర-గన్నవరం : ఎస్టీయూ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, సీపీఐ గన్నవరం నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు పెద్దు వెంకటరత్నం కింద పడిపోవటంతో పక్కటెముక నలిగి ఇంటివద్ద ఉన్నారు. ఆయనున్న శనివారం సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నార్ల వెంకటేశ్వరావు, జిల్లా రైతు సంఘం గౌరవ అధ్యక్షులు వెలగపూడి ఆజాద్, సీపీఐ జిల్లా కార్యదర్శి టి తాతయ్య, రైతు సంఘం నాయకులు ముక్కమాల ఉమామహేశ్వరావు, కాట్రగడ్డ రామచంద్ర జోషి, ఎన్ బాబూరావు తదితరులు ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని పరామర్శించారు.

నాగరాజు కుటుంబాన్ని పరామర్శించిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం మండలం తెల్లప్రోలు గ్రామంలో సీపీఐ నియోజకవర్గ సభ్యుడు ఎర్రగుంట్ల నగరాజు గుండే నొప్పితో చనిపోయారు. శనివారం తెల్లప్రోలు స్వగృహంలో ఆయన కుటుంబాన్ని సీపీఐ నాయకులు పరమర్శించారు. సీపీఐ పార్టీ కుటంబానికి అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం గౌరవ అధ్యక్షులు వెలగపూడి ఆజాద్, రైతు సంఘం నాయకులు ముక్కమాల ఉమామహేశ్వరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నార్ల వెంకటేశ్వరరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి టి తాతయ్య, రైతు సంఘం నాయకులు ముక్కమాల ఉమామహేశ్వరరావు, కాట్రగడ్డ రామచంద్ర జోషి, ఎన్ బాబూరావు, చాంగంటిపాటి వెంకటేశ్వరవు పరామర్శించారు.

వరిపొలాల్లో తొలగని నీరు...
కుళ్లిపోతున్నవరి పైరు

విశాలాంధ్ర-కూచిపూడి : తుఫానుతో కురిసిన వర్షాలతో మునిగిపోయిన వరి పొలాలు శనివారం నాటికి కూడా ముంపు నుంచి కోలుకోలేదు. వర్షాలు తగ్గి నాలుగు రోజులు అవుతున్నా కాజశివారు మట్ల మాలపల్లి లోని దరిదాపు వెయ్యి ఎకరాల పొలం మోకాళ్ళ లోతు నీటిలోనే కొట్టుమిట్టులాడుతు న్నాయి. ఇదే విషయాన్ని ఆ రైతులు విలేకరుల దృష్టికి తెచ్చారు.రామాలయం వెనక గల స్తంభాల దొడ్డి,అవిరిదొడ్డి, దొంగల దొడ్డి, తుమ్మల చేను తదితర ప్రాంతాలలో ఉన్న డ్రైను, పంట బోదులు పూడిపోవడంతో వర్షం ఆగిపోయి 96 గంటలు దాటినానీరు నిలవ ఉండటంతో వరి పంట కుళ్ళిపోయి దుర్వాసన వస్తుందని రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఇదే సమయంలో ఆ ప్రాంతంలోసాగు చేసిన ఎం.టి. యు 13 18, ఎం. టి.యు.వరి కంకులు మొలక వచ్చింది. దీనితో వేలాది రూపాయలు వెచ్చించి సాగుచేసిన రైతులు, కౌలు రైతులు దెబ్బతిన్న పంటను ఏమి చేయాలో తెలియక సతమతమవుతున్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి, మంత్రులు, పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ తో సహా అందరూపంట దెబ్బతిన్న రైతులను ఆదుకుంటామని చేస్తున్న ప్రకటనలు ప్రచారానికే పరిమితమైనాయని, పంట నష్టం అంచనాలువేయటానికి వ్యవసాయ అధికారులు ఏ విధమైన జీవోలు రాలేదనే కుంటి సాకుతో తమను ఇబ్బందులు పెడుతున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికికూడా వ్యవసాయ శాఖ అధికారులు ముంపు పాలైన వరి పొలాలను చూడటానికి రాలేదంటే వారికి రైతుల పట్ల, వ్యవసాయం పట్ల ఉన్న సవతి తల్లిప్రేమ వెల్లడవుతోందని అధికారులు వైఖరికి నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఆర్బీకే చైర్మన్ పేకేటి సీతారామరెడ్డి , ఐ సి ఆర్ పి. గోకపైకనకదుర్గ, రైతుల సమస్యను ఎమ్మెల్యే అనిల్ కుమార్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు ఆ ప్రాంతంలోని రైతులు, కౌలు రైతులైన గోకపై మోహనరావు, గోకపై రత్నారావు, పాతపాటి రవి, రాయవరపు నాగరాజు, వేల్పూరు వెంకయ్య, మంద రామకృష్ణారెడ్డి, మందుమ వంశీకృష్ణారెడ్డి, గోకపై గోవిందు, గోకపై జయమ్మ, మాదాసి నాగేశ్వరరావు తదితరులు తమ ఆవేదన వ్యక్తం చేశారు

దత్తు 30వ వర్ధంతి

విశాలాంధ్ర-కూచిపూడి : తొలితరం కమ్యూనిస్టు పోరాట యోధుడు కామ్రేడ్ దోనేపూడి దత్తు(మంత్రి పాలెం) 30 వర్ధంతి వేడుకలు శనివారం మొవ్వమండలం కాజ గ్రామంలో కృష్ణాజిల్లా చేనేత కార్మిక సంఘ అధ్యక్షులు, బిఎస్ఎన్ఎల్ విశ్రాంతి అధికారి కోదాటి నారాయణరావు ఇంటి వద్ద ఘనంగానిర్వహించారు. భూపోరాట యోధుడిగా చంద్ర రాజేశ్వరరావు, కంతంనేని అచ్యుతరామయ్య, మాలంపాటి బాల భాస్కరరావు తదితర ఉద్దండులతో కలసి చల్లపల్లి భూముల కోసం చేసిన పోరాటాలు నేటి యువతరంకు స్ఫూర్తిదాయమనిపాల్గొన్న వక్తలు పేర్కొన్నారు. మొవ్వ మండలం మంత్రి పాలెంగ్రామసర్పంచ్.గా పేద వర్గాలకు చేసిన సేవలను ప్రస్తావించారు. సీపీఐ పామర్రు నియోజక వర్గ ప్రత్యేక ఆహ్వానితులు కోదాటి నారాయణరావు దత్తు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పామర్రు నియోజకవర్గ కార్యదర్శి చెరుకు శ్రీనివాసరావు, నియోజకవర్గ సహాయ కార్యదర్శులు కోసూరు వెంకట అప్పారావు, చందోలు నాగేశ్వర రావు, చేనేత కార్మికులు కోదాటికనకదుర్గారావు, పంచల మోహనరావు, కొర్నిపాటిశ్రీనివాసరావు, నందం జగదీష్, చిరందాసు సత్యనారాయణ, నారగాని సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఆయన చిత్రపటానికి నేతలు లాల్ సలాములు అర్పించారు.

యద్దనపూడి రోడ్డుకు మరమ్మతులు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వమండలం యద్దనపూడి గ్రామానికి వెళ్లే జిల్లా పరిషత్ రోడ్డు అభివృద్ధి పనులకు శనివారం ఎంపీపీ కొండేటి ఇందిర శ్రీకారం చుట్టారు. పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ సూచనలతో ఆ రహదారికి మండల పరిషత్. నిధులనుంచిరూ.4 లక్షలను ఎంపీపీ కేటాయించారు. దేనితో పామర్రు.. చల్లపల్లి ఆర్‌ఆర్బీరహదారి నుంచి పంట కాలవకట్టమీదగా యద్దనపూడి గ్రామంలోకి వెళ్ళేరహదారి పంచాయతీరాజ్ ఏ.ఈ. బి రామారావు ఆధ్వర్యంలో పనులు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాకాబాలకృష్ణ, జడ్పిటిసి రాజులపాటి పార్వతి లతోపాటు అధికార పార్టీ నాయకులు కైలా రమేష్ బాబు, కొండేటి చందు, రాజుల పాటిమురళి, గ్రామస్తులు పాల్గొన్నారు

ఆడుదాం ఆంధ్ర కమిటీలు ఏర్పాటు

విశాలాంధ్ర-మచిలీపట్నం : రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 15వ తేదీ నుండి ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఆడుదాం ఆంధ్ర టోర్నమెంటును పటిష్టంగా నిర్వహించేందు కోసం జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో కమిటీలను ఏర్పాటు చేస్తూ జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్ను సజావుగా నిర్వహించేందుకు నిర్వాహక కమిటీ, సాంకేతిక కమిటీలను జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో ఏర్పాటు చేశారు. ఆ ప్రకారం జిల్లా స్థాయి నిర్వాహక కమిటీలో జిల్లా కలెక్టర్, జిల్లా పోలీస్ అధికారి పి జాషువా, సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ తో సహా మొత్తం 27 మంది వివిధ శాఖల జిల్లా అధికారులు సభ్యులుగా ఉంటారు. అలాగే సాంకేతిక కమిటీలో ఉమ్మడి కృష్ణ జిల్లా క్రీడల ప్రాధికార సంస్థ సీఈఓ యూ. శ్రీనివాసరావు, కోచ్ లతో సహా 10 మంది సభ్యులు ఉంటారు. వీరంతా కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్, ఖోఖో క్రీడల నిర్వహణకు అవసరమైన సాంకేతికతను అందించడంతోపాటు క్రీడా సామాగ్రి ఎప్పటికప్పుడు పరిశీలిస్తారు. అలాగే నియోజకవర్గ, మండల స్థాయిల్లో కూడా నిర్వాహక, సాంకేతిక కమిటీలను ఏర్పాటు చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. నియోజకవర్గ స్థాయిలో నిర్వాహక కమిటీలో ప్రధానంగా ఆయా రెవెన్యూ డివిజన్ అధికారులు, డిఎల్డివోలు, డి టి డబ్ల్యూఓ, వయోజన విద్య ఉపసంచాలకులు అధ్యక్షులుగా వ్యవహరిస్తారు. మండల స్థాయి నిర్వాహక కమిటీలో సంబంధిత తహసిల్దారు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవో, ఎంఈఓ, ఎస్సైలు ఇతర అధికారులు సభ్యులుగా ఉంటారు సాంకేతిక కమిటీలో వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులను సభ్యులుగా నియమించారు. ఆడుదాం ఆంధ్ర టోర్నమెంటు నిర్వహణ కోసం నాలుగు స్థాయిల్లోనూ మాస్టర్ డేటా షీట్లు సిద్ధం చేయాలన్నారు. ప్రతి గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో 10 మంది క్రీడా వాలంటీర్లను గుర్తించాలని ఇందులో ఇద్దరు వాలంటీర్లను డిజిటల్ స్కోరింగ్ మ్యాచ్ల తయారీ కోసం సరైన శిక్షణ ఇచ్చి సిద్ధం చేయాలని ఆ ఉత్తర్వుల్లో కలెక్టర్ సూచించారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు వారి పరిధిలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బందిని ఆడుదాం ఆంధ్ర టోర్నమెంటును షెడ్యూల్ ప్రకారం నిర్వహణ కోసం కేటాయించిన విధుల గురించి తెలియజేసి విడుదల చేయాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆడుదాం ఆంధ్ర టోర్నమెంటును నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ఈనెల 15వ తేదీ నుండి వచ్చే ఏడాది ఫిబ్రవరి 3 వ తేదీ వరకు ప్రభుత్వ సెలవులు, పండుగలు మినహాయించి 51 రోజులపాటు గ్రామ వార్డు సచివాలయ స్థాయి నుండి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో సజావుగా నిర్వహించాలన్నారు. ఇందుకోసం జిల్లాకు అందిన క్రీడా సామాగ్రిని, ట్రోఫీలను, పతకాలను, ధ్రువీకరణ పత్రాలతో పాటు అర్హత గల నగదు బహుమతులు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ఎంపీడీవోలకు పంపిణీ చేశామని, వాటిని వారు గ్రామ వార్డు సచివాలయాల నుండి నియోజకవర్గం స్థాయి వరకు అందరికీ సజావుగా పంపిణీ చేయాలని ఆ వుత్వరుల్లో కలెక్టర్ సూచించారు.

తెల్లరేషన్ కార్డుదారులకు ఉజ్వల గ్యాస్

విశాలాంధ్ర-అవనిగడ్డ : విజయకృష్ణ గ్యాస్ ఎంటర్‌ప్రైజెస్ ద్వారా గ్యాస్ లేని తెల్లరేషన్ కుటుంబాల వారికి ఉజ్వల గ్యాస్‌కు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా గ్యాస్ కనెక్షన్ మంజూరు చేశారని, భారతీయ జనతా పార్టీ అవనిగడ్డ నియోజకవర్గ కో కన్వీనర్ తుంగల వెంకట గిరి చెప్పారు. శనివారం విజయకృష్ణ గ్యాస్ అధినేత మత్తి శ్రీనివాసరావుతో వెంకట గిరి కలిసి ఉజ్వల గ్యాస్ అర్హత ఉన్న వారికి గ్యాస్ కనెక్షన్ పంపిణీ చేసి మాట్లాడారు. ప్రధానమంత్రి ఉజ్వల యోజన ద్వారా ఎవరైతే లబ్ధిదారులు ఉన్నారో వారికి ఉచిత గ్యాస్ కనెక్షన్ ఇస్తున్న తరుణంలో ఇప్పటికే 249 అర్జీలు వచ్చాయని వీరిలో అర్హత ఉన్నవారికి ఇస్తున్నామని గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ మత్తి శ్రీనివాసరావు చెప్పినట్లు గిరి అన్నారు. గ్యాస్ లేని తెల్లరేషన్ కుటుంబాల వారు ఉజ్వల గ్యాస్ అర్హతకు అర్జీలు వెంటనే సమర్పించుకోవాలన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు బహుకరణ

విశాలాంధ్ర-అవనిగడ్డ : కంప్యూటర్ కోర్సు విద్యార్థులకు శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు పుస్తకాలు బహుకరించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ కోర్సు అభ్యర్థిస్తున్న విద్యార్థులకు శనివారం తోట శ్యామ్ కిషోర్ నాయుడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు ఎంతో విలువ కలిగిన పుస్తకాలను ప్రిన్సిపాల్ డా॥ డి ఉమారాణికి అందచేశారు. ఈ సందర్భంగా ఉమారాణి మాట్లాడుతూ తోట శ్యామ్ కిషోర్ నాయుడు సేవ కార్యక్రమాలతో పాటు కంప్యూటర్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడే పుస్తకాలను అందచేయడంతో శ్యామ్ కిషోర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, కంప్యూటర్ విద్యార్థులతో పాటు పలువురు పాల్గోన్నారు.

చిన్న పిల్లలకు వాహనాలిస్తే చర్యలు

విశాలాంధ్ర-గుడివాడ : చిన్న పిల్లలు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కూడ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాద్ అన్నారు. శనివారం కృష్ణాజిల్లా పోలీసు సూపరింటెండెంట్ జాషువా, గుడివాడ డీఎస్పీ శ్రీకాంత్ అదేశాల మేరకు పట్టణంలో పలుచోట్ల లైసెన్స్ లేని వారిపై ఎంటివంటి ఇన్స్‌రెన్స్ లేని వాహనలపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాద్ మాట్లాడుతూ పట్టణంలో వాహనములకు సంబంధించిన సరైన పత్రములు లేని, , డ్రైవింగ్ లైసెన్స్‌లేని వారిపై, మద్యం సేవించిన వారిపై ఎంవియాక్ట్ ప్రకారం తగుచర్యలు తీసుకొవడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, ఏ విధమైన వాహనమును నడపరాదన్నారు. సెల్ఫోన్ ఉపయోగిస్తూ వాహనమును నడిపై వారికి కౌన్సిలింగ్ ఇచ్చి పింపిచడం జరిగిందన్నారు. ప్రతి వాహనదారుడు నిభందనల ప్రకారం నడుచుకోవలని చూచించారు.

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్ర విద్యారంగాన్ని అస్తవ్యస్త విధానలను అమలు చేస్తూ భ్రష్టుపట్టిస్తుంది,ఉపాధ్యయులు బాగుంటేనే విద్యార్థులు అభివృద్ధిలోకి వస్తారని తక్షణం ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని లేకుంటే రానున్న ఎన్నికల్లో మూల్యం చెల్లించుకోక తప్పదని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు హెచ్చరించారు. డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం విజయవాడ ధర్నా చౌక్ లో ఉపాధ్యాయులు ధర్నా చేట్టారు.ఈ సందర్భంగా ఫెడరేషన్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి కె.నరహరి,ఎన్‌వి.రమణయ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వులు 117 ను రద్దుచేసి 3,4,5 తరగతుల తరలింపు నిలిపివేయాలని,...ఏపీ జిపిఎస్ విధానాన్ని ఉపసంహరించుకొని,పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పాఠశాల విద్యా రంగాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ ఉత్తర్వులు 117 ను రద్దుచేసి 3,4,5 తరగతుల తరలింపు నిలిపివేయాలని,...ఏపీ జిపిఎస్ విధానాన్ని ఉపసంహరించుకొని పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వ ఉత్తర్వులు 117,84,85 ల ప్రభావంతో వేలాది ప్రాథమిక పాఠశాలలో మూతకు గురవుతున్నాయని, ప్రాథమిక తరగతులు అందుబాటులో లేక పేద పిల్లలు ప్రైవేటు పాఠశాలల వైపు వెళ్లిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ను బకాయిలను తక్షణమే చెల్లించాలన్నారు. నూతన విద్యా విధానం 20-20 సిఫారసు మేరకు పాఠశాల విద్యలో మాతృభాష మాధ్యమం అమలు చేయాలన్నారు. ప్రతి నెల ఒకటవ తేదీన జీతాలు చెల్లించాలన్నారు.నాడు నేడు బాధ్యతల నుండి ఉపాధ్యాయులను తప్పించాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నాలో రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు,రాష్ట్ర కార్యదర్శి మధు,ఉఆధ్యాక్రాంతి ప్రధాన సంపాదకులు కె.రత్నం,గోట్ల చంద్రశేఖర్,డిటిఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణయ్య,ధర్మేంధరెడ్డి,ఎం.అదినారాయణ,ఎం.రామకృష్ణ,కాంతి,తదితరులు పాల్గొన్నారు.

నేటికీ నీటిలోనే వరి పనలు

విశాలాంధ్ర-పమిడిముక్కల: తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాలకు చేతికొచ్చిన పంట నీటి పాలౌవటంతో దానిని దక్కించుకోవడానికి రైతులు నానా తంటాలు పడుతున్నారు.మండలంలో ఐరైవ వేల ఎకరాల్లో వరిసాగు చేయగా పదునాలుగు వేల ఎకరాల్లో పంట నీటిపాలైంది.నేలవాలి పంట పైకితీద్దాం మంటే నీరు వుండుటచే సాధ్యపడుట లేదని పనలు తిప్పుదామంటే వడ్లు రాలిపోతున్నాయని వాపోతున్నారు.కనకవల్లి డ్రైన్, రేగోడు స్థాయి కి మించి ప్రవహిస్తున్నాయి.చెరకు తోటల్లో నీరు చేరుట వలన నరుకుటకు కొన్ని రోజులు ఆగాలని అధికారులు అంటున్నారని రైతులు తెలిపారు.ప్రస్తుతం ఎండ రావటంతో పనలను తిప్పుతున్నామని ముళ్ళపూడి కి చెందిన రాంబాబు తెలిపారు.ధాన్యం ఆరబోసి తేమ లేకుండా లోడు చేస్తున్నామని తెలిపారు.

మాజీ ఎంపీపీ కుటుంబానికి కుమార్‌రాజా పరామర్శ

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని వెంట్రప్రగడ గ్రామంలో మాజీ ఎంపీపీ పునుకొల్లు వెంకట రత్న ప్రసాద్ అన్న పునుకొల్లు వెంకట కృష్ణ ప్రసాద్ ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ వర్ల కుమార్ రాజా వెంట్రప్రగడ తన స్వగృహంలో మృతుని చిత్రపటానికి పూలమాలవేసి శనివారం నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పునుకొల్లు సూర్యనారాయణ, రాచూరి ప్రభుదాస్, చదలవాడ రాధా, జక్క శ్రీనివాస రావు, మైనేని నరేంద్ర, కాండ్రు అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు: విజయవాడ
O.S.No.206/2022
Between:
Devarapalli (Mahanti/Chodiboyina) Harika Mohana Ravali - Plaintiff
And
Mahanti Ramu & 3 others - Defendants
4వ ప్రతివాది అడ్రస్:
Mahanti (Sasubilli) Bharathi,
W/o. Sasubilli Manoj Kumar,
D/o. M.Ramu,
Presently at: C/o. Mahanti Ramu,
D.No.8-58, Nidamanuru Village,
Vijayawada Rural,
Krishna District - 521 104.
పై తెలిపిన 4వ ప్రతివాది ఎన్ని పర్యాయములు శ్రీ కోర్టు వారి ద్వారా, రిజిస్టర్ పోస్టుద్వారా నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, శ్రీ కోర్టువారు పేపర్ పబ్లికేషన్ ద్వారా 4వ ప్రతివాదికి నోటీసులు ఆర్డర్ చేసినారు. కాబట్టి 4వ ప్రతివాది ది.2-1-2024 న స్వయముగా కాని, తన లాయర్ గారి ద్వారాగాని శ్రీ కోర్టువారి ఎదుట హాజరై ఎట్టి ఆక్షేపణలు ఉన్న తెలుపగలరు. లేని ఎడల శ్రీ కోర్టు వారు వీరి పరోక్షమున కేసు తీర్మానించుదురు అని ఇందు మూలముగా తెలియచేయడమయినది.
వాయిదా - 2-1-2024
/ శ్రీ కోర్టు వారి అనుమతితో/
పి.శివ శంకర రావు, అడ్వకేట్,
గాంధీనగర్, విజయవాడ-3.
విజయవాడ, తేది:9-12-23

చెరువులు అదృశ్యంపై విచారణ

విశాలాంధ్ర-పమిడిముక్కల: మండలంలోని గోపువానిపాలెం పరిధిలోని "వల్లభుడి చెరువు" "పట్టాభిరాముడి చెరువు "లు అదృశ్యం (ఆక్రమణ)పై జిల్లా పంచాయతీ అధికారిని విచారణ చేయవల్సిందిగా రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పి. లక్ష్మారెడ్డి ఆదేశించారని సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస గౌడ్ తెలిపారు. వల్లభుడు చెరువు సర్వే నెం.30/1 నుంచి 30/9 వరకు ఎ.9-88 సెంట్లు, పట్టాభి రాముడి చెరువు రి.సర్వే.నెం.93/1 93/2 ఎ.4.44సెంట్లు అదృశ్యం (ఆక్రమణ) లో వున్నట్లు సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస గౌడ్ ఇటీవల రాష్ట్ర లోకాయుక్త కు ఫిర్యాదు మేరకు జిల్లా పంచాయతీ అధికారి ఎస్.వి. నాగేశ్వర నాయక్, గుడివాడ డి.ఎల్.పి.ఓ. జి.సంపత్ కుమారి ని గోపువాని పాలెం కార్యదర్శిని వివరణ కోరుతూ ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. సదరు చెరువులను పంచాయతీ వారు స్వాదీనం చేసుకోనేందుకు జిల్లా కలెక్టర్ కి, డి.పి.ఓ.లు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు లో పేర్కొన్నట్లు జంపాన తెలిపారు.

ఏపీ ఎన్జీఓ చల్లపల్లి యూనిట్ కార్యదర్శిగా మాధవేంద్రరావు

విశాలాంధ్ర-చల్లపల్లి : ప్రభుత్వ ఉద్యోగులు ఐక్యతతో ముందుకు సాగాలని ఏపీ ఎన్జీఓ జిల్లా అధ్యక్షులు ఉల్లి కృష్ణ అన్నారు. శనివారం చల్లపల్లి మండల పరిషత్ కార్యాలయంలో చల్లపల్లి ఎన్జీఓ యూనిట్ కార్యవర్గ సమావేశం జరిగింది. చల్లపల్లి యూనిట్ అధ్యక్షులు తోట సుధాకరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నూతన కార్యదర్శిగా పేర్ని మాధవేంద్రరావు, నూతన ఉపాధ్యక్షులుగా కే.రామకోటేశ్వర రావు, రాజేంద్ర ప్రసాద్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల పరిశీలకులుగా జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ హేమప్రకాష్, జిల్లా సెక్రటరీ వెంకటేశ్వర రావు వ్యవహరించారు. అసోసియేట్ అధ్యక్షులు పూసపాటి బ్రహ్మం, ఉపాధ్యక్షులు ఎన్.బాబూరావు, కోశాధికారి విజయకుమార్, జాయింట్ సెక్రటరీలు రాంబాబు, ఏ.శ్రీనివాస రావు, మహిళా జాయింట్ సెక్రటరీ ఎం.వనజ, సంఘ సభ్యులు హాజరయ్యారు.

కాంగ్రెస్‌ని బలోపేతం చేయండి : శివాజీ

విశాలాంధ్ర-చల్లపల్లి : కాంగ్రెస్ పార్టీని గ్రామ గ్రామన బలోపేతం చేయాల్సిన సమయం ఆసన్నమైందని అందుకు అనుగుణంగా కార్యకర్తలు ఒక సైనికుల్ల కృషి చేయాలని ఏపీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొలను కొండ శివాజీ పిలుపునిచ్చారు. అవనిగడ్డ నియోజకవర్గంలో పర్యటించిన ఆయన చల్లపల్లి మండల కాంగ్రెస్ కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశమయ్యారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రిజ్వాన్ ఆధ్వర్యంలో కార్యకర్తలు శివాజీని కలిసి అభినందించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను పేరుపేరునా ఆయన పిలిచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో చల్లపల్లి వెంకటేశ్వరరావు, మోపిదేవి వెంకటేశ్వరరావు, జగ్గవరపు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

విశాలాంధ్ర-మచిలీపట్నం : మండల పరిధి పెదపట్నం గ్రామ పంచాయతీలో తుఫాన్ సందర్భంగా పేర్ని కృష్ణ మూర్తి (కిట్టు) శనివారం నష్టపోయిన రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైచౌంగ్ తుఫాన్ సందర్భంగా పెదపట్నం లో నష్టం పోయిన రైతులను పరామర్శించి, ఇది రైతు ప్రభుత్వం రైతుకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని మీరు ఎవరు అధైర్య పడద్దని రైతుకు ఆయన భరోసా ఇచ్చారు. నష్టపరిహారం త్వరలోనే ప్రభుత్వం అందజేస్తుందని,రైతు భరోసా కేంద్రం ద్వారా అధికారులు నష్టపోయిన పంటను పరిశీలించి వారికి నష్టపరిహారం వెంటనే అందేలా చర్యలు చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లంకె వెంకటేశ్వరావు కృష్ణాజిల్లా వైఎస్ఆర్ పార్టీ రైతు విభాగము అధ్యక్షులు శ్రీకాకుళం బాబు, కృష్ణాజిల్లా కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ గడిదేసి బాల యేసు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సలహాదారులు లెల్ల జోజి, పెదపట్నం రైతు సలహా మండలి అధ్యక్షులు గడిదేశి రాజు, గ్రామ రైతులు అగ్రికల్చర్ అసిస్టెంట్ ప్రవలిక తదితరులు పాల్గొన్నారు.

పండ్లు రొట్టెలు పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా అనాథ బాలలకు పండ్లు రొట్టెలు శనివారం పంపిణీ చేశారు. డిసెంబరు10వ తేదీ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆఫ్ ఇండియా జాతీయ కమిషనర్ చెన్నుపాటి శ్రీకాంత్ ఆదేశాల మేరకు శనివారం గాంధీనగర్ సాంబమూర్తి రోడ్డులోని ఎస్‌కెసివి చిల్డ్రన్స్ ట్రస్ట్ లోని అనాథ బాలలకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ కమిషన్ ఆఫ్ ఇండియా ఉమెన్ పోర్ట్ ప్రెసిడెంట్ కొండా జయలక్ష్మి, ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఆయేషా, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధునికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-ఘంటసాల : ప్రమాదవశాత్తు ఓ వృద్ధుడు తీవ్ర గాయాలపాలైన సంఘటన మండల పరిధిలోని కొడాలి సత్రం సెంటర్ నందు శనివారం చోటుచేసుకుంది. ఎస్సై కుడిపూడి శ్రీనివాస్ అందించిన వివరాల మేరకు మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన గూడపాటి ఆదిశేషు కొడాలి ప్రధాన సెంటర్లో ప్రమాదవశాత్తు ఆర్టీసీ బస్సు తగలడంతో తీవ్ర గాయాలయ్యాయి.ఈ ప్రమాదంలో వృద్ధుని కాలు విరిగినట్లు తెలిపారు. ఎస్సై కుడిపూడి శ్రీనివాసు తన సిబ్బందిని పంపి బాధితుని హుటా హుటిన ఆసుపత్రికి తరలించి, ట్రాఫిక్ క్లియర్ చేయించడం జరిగింది. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వెంటనే పోలీస్ స్టేషన్కు ఫోన్ నెంబర్ 9440 796472 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించగలరని మండల ప్రజలను ఎస్ఐ శ్రీనివాస్ కోరారు.

జనవరి 20న బీఆర్ అంబేద్కర్ విగ్రహం, స్మృతివనం ప్రారంభం

ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : సామాజిక న్యాయస్ఫూర్తికి ప్రతిబింబంగా 18 ఎకరాల విశాల స్థలంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న 125 అడుగుల ఎత్తయిన డా.బీఆర్.అంబేద్కర్ విగ్రహం, స్మృతివనాలను జనవరి 20న రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి వెల్లడించారు. నగరంలోని స్వరాజ్య మైదానంలో డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం, స్మృతివనం పనులను ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శనివారం పరిశీలించారు. పనుల సత్వర పూర్తికి అధికారులు, కేసీపీ ప్రతినిధులకు మార్గనిర్దేశనం చేసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఇప్పటికే డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణం పూర్తయిందని, ఇంకా ప్రధానంగా విగ్రహం చుట్టూ ఉన్న ప్రాంగణం లో చేపడుతున్న పనుల పూర్తి చేసేందుకు దృష్టి సారించినట్లు తెలిపారు. స్మారక మ్యూజియం, మినీ థియేటర్, కన్వెన్షన్ సెంటర్, కేంటీన్ పనులను లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేయనున్నట్లు తెలిపారు. స్మృతివనం ప్రాంగణమంతా పచ్చదనం ఉట్టిపడేలా ప్రణాళికలకు అనుగుణంగా సుందరీకరణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉన్న కేబీఆర్ నేషనల్ పార్కు చుట్టూ వాక్ వే, విజయవాడలోని డా.ఆర్ అంబేద్కర్ విగ్రహం, స్మృతివనం హరిత శోభతో కళకళలాడేలా తీర్చిదిద్దటంతో పాటు వాక్‌వే ఏర్పాటు, ఫౌంటైన్ పనులు ఇప్పటికే పూర్తి చేసినట్లు తెలిపారు.

పట్టణ సుందరీకరణకు ప్రణాళిక

రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల సుందరీకరణ అనేది ప్రభుత్వ ప్రాధాన్యతగా ఉందని ఆ దిశగా ప్రణాళికాయుత చర్యలు తీసుకుంటున్నట్లు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మి తెలిపారు. విశాఖపట్నం, కాకినాడ ఇతర స్మార్ట్ సిటీలతో పాటు నెల్లూరు, కర్నూలు తదితర నగరాల్లోనూ సుందరీకరణ, హరిత ప్రాజెక్టుల అమలుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నగరాలలోని భౌగోళికంగా వాటి ప్రత్యేకతల ఆధారంగా ప్రాజెక్టులు చేపడుతున్నామని, ఇందులో భాగంగా రాజమహేంద్రవరంలో నదీ అభిముఖ సుందరీకరణ పనులు చేపట్టినట్లు చెప్పారు. 110 చెరువులను మిషన్ అమృత్ సరోవర్ కింద అభివృద్ధి చేసి వాటి చుట్టూ వాక్‌వేల ఏర్పాటు, పచ్చని మొక్కలతో గ్రీన్ బెల్టు అభివృద్ధి, మరో రెండు నెలల్లో ఈ పనులన్నీ పూర్తి కానున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ డా.పి.సంపత్ కుమార్ పాల్గొన్నారు.

నేడు దోనేపూడి దత్తు 30వ వర్ధంతి

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): భూ పోరాట యోధులు ఉమ్మడి కృష్ణాజిల్లా పార్టీ నాయకులు అమరజీవి కామ్రేడ్ దోనేపూడి దత్తు 30వ వర్ధంతి నేడు ఈ నెల 10వ తేదీన (ఆదివారం) ఉదయం 11 గంటలకు దాసరి భవన్‌లో జరుగుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

ఎన్నికల సంఘం నియమాలు పాటించాలి

విశాలాంధ్ర-వీరులపాడు: రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం ఓటర్ జాబితా వెరిఫికేషన్ కార్యక్రమంలో భాగంగా ఓటరు జాబితాలో సవరణకు చేయాలని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు చీదిరాల భారత్రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొండ్రగుంట శ్రీనివాస కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరణించిన వారిని, డబుల్ ఎంట్రీలను, దొంగ ఓట్లను గుర్తించి, తొలగించుటయే గాక ఒక కుటుంబంలోని ఓటర్లను ఒకే బూత్ లో ఉండే విధంగా, ఇంటి సంఖ్య వరుస క్రమంలో ఉండే విధంగా ఓటర్ జాబితాను సవరించమని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించినప్పటికి బూత్ లెవెల్ అధికారులు మరణించిన వారి ఓట్లు మాత్రమే తొలగించి, యధాతధంగా ఓటర్ జాబితాను ప్రచురించారు. ఓటరు జాబితాలోని తప్పులను సరిచేయాలని మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జుజ్జూరు గ్రామంలో జల్లి ఏసోబు కమ్యూనిటీ హాలులో తహశీల్దార్ కార్యాలయంలో శనివారం వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు చీదిరాల భారత్రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొండ్రగుంట శ్రీనివాస కుమార్‌లు మాట్లాడుతూ గత సెప్టెంబర్ నెలలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం ఓటర్ జాబితా వెరిఫికేషన్ కార్యక్రమంలో భాగంగా ఓటరు జాబితాలో మరణించిన వారిని, డబుల్ ఎంట్రీలను, దొంగ ఓట్లను గుర్తించి, తొలగించుటయే గాక ఒక కుటుంబంలోని ఓటర్లను ఒకే బూత్ లో ఉండే విధంగా, ఇంటి సంఖ్య వరుస క్రమంలో ఉండే విధంగా ఓటర్ జాబితాను సవరించమని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించినప్పటికి బూత్ లెవెల్ అధికారులు మరణించిన వారి ఓట్లు మాత్రమే తొలగించి, యధాతధంగా ఓటర్ జాబితాను ప్రచురించారు. వీరులపాడు మండలంలో 118 వ బూత్ నుండి 166 బూత్ వరకు అనగా 49 బూత్ లలో ఒక కుటుంబంలోని ఓటర్లు వేరు వేరు చోట్ల ఉండటం, ఇంటి నంబర్లు క్రమ సంఖ్యలో లేకపోవడం,ఇంటి నంబరు క్రమ సంఖ్యలు లేకపోవడం, దీనివలన ఒక కుటుంబంలోని ఓట్లు ఎక్కడున్నాయో తెలుసుకోలేనటువంటి పరిస్థితి ఉంది కావున సెప్టెంబర్ నెలలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించిన విధంగా ఒక కుటుంబంలోని ఓట్లు ఒక ఓటర్ జాబితాలో, ఒకే బూతులో, ఇంటి నెంబరు క్రమ సంఖ్యలో ఉండే విధంగా ఓటరు జాబితాలు సరి చేయాలని వినతి పత్రాన్ని తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ అంకమ్మ రావు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ ఎర్రగుంట కృష్ణారావు, యూనిట్ ఇంచార్జ్ రోశయ్య, మల్లికార్జున్, ఐ టీ డి పి అధ్యక్షుడు శేషు, ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకుడు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికుడిని దారి మళ్లించి దాడి

- రూ.15వేలు తీసుకుని పారిపోయిన ముగ్గురు
- రైల్వేస్టేషన్ నుంచి బస్టాండ్‌కి వెళ్లేందుకు ఆటో ఎక్కిన బాధితుడు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): ఆటోడ్రైవర్ ప్రయాణికుడిని దారి మళ్లించాడు. ముగ్గురు కలిసి ప్రయాణికుడి పై దాడి చేశారు. అతని వద్ద ఉన్న రూ.15 వేలు తీసుకుని పారిపోయారు. ఈ ఘటన శనివారం విజయవాడ భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం రాజస్థాన్‌కు చెందిన వ్యక్తి ఐస్‌క్రీమ్ వ్యాపారం చేస్తుంటాడు. కోయంబత్తూరు నుంచి జైపూర్ వెళ్లేందుకు రైలులో విజయవాడ చేరుకున్నాడు. అక్కడి నుంచి బస్టాండ్ వెళ్లేందుకు ఆటో మాట్లాడున్నాడు. ఆటో డ్రైవర్ తుమ్మలపల్లి కళాక్షేత్రం, లోబ్రిడ్జి ప్రాంతంలో కొద్ది సేపు అక్కడే ఆటోను తిపే క్రమంలో మరో ఇద్దరు యువకులు ఆటో ఎక్కారు. అక్కడి నుంచి దుర్గమ్మ ఫ్లైవోవర్ మీదుగా భవానీపురం ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్డులోని తీసుకుని వెళ్లి దాడి చేశారు. అతని వద్ద ఉన్న రూ.15వేలు తీసుకుని పరారైయ్యారు. ఈమేరకు బాధితుడు భవానీపురం పోలీసులను ఆశ్రయించాడు.

పచ్చడి బండతో దాడి...తీవ్రగాయాలు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం) : తల పై పచ్చడి బండతో ఓ యువకుడు దాడి చేశాడు. ఈ ఘటన శనివారం విజయవాడ పాయకాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం విజయవాడ రూరల్ మండలం పాతపాడుకు చెందిన మరియ దాసు(44) వాటర్ ట్యాంక్ బండ్ వద్ద భోజనం చేస్తున్నాడు. ఆ సమయంలో అదే ప్రాంతానికి చెందిన ప్రవీణ్ సిగరేట్ కావాలని అడిగాడు. మరిదాసు సిగరేట్ ఇచ్చి ఈ ప్రాంత యువకులను చెడువ్యాసనలకు గురి చేస్తున్నావు అంటూ అసభ్యకరంగా మాట్లాడు. కోపంతో ప్రవీణ్ పచ్చడి బండ తీసుకుని వచ్చి తల్ల పై దాడి చేశాడు. తీవ్రగాయాలైన బాధితుడిని స్థానికులు ఆస్పత్రికి తరలించారు. ఈమేరకు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మంగొల్లు, వేమవరం గ్రామాల్లో బాలబాట

విశాలాంధ్ర-వత్సవాయి : మండలంలోని మంగొల్లు మరియు వేమవరం గ్రామాలలో సిఎఆర్డిఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాలబాట కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆ సంస్థ డిడి కన్నె బేబీ మాట్లాడుతూ ఈ బాలబాట కార్యక్రమాన్ని 2020 సంవత్సరంలో డాక్టర్ రంజన్ స్థాపించారని ఆయన తరువాత పుల్లగోర ఫ్రాంక్ విశ్వనాథం కొనసాగించడం జరుగుతుందని బడి ఈడు పిల్లలు పాఠశాలల్లోనే చదువుకోవాలని పనులకు వెళ్లకూడదని వారి యొక్క విద్యయే ఈ స్వచ్ఛంద సంస్థ యొక్క లక్ష్యమని అన్నారు నిరక్షరాస్యులైన తల్లిదండ్రులు ఉన్నట్లయితే గురుకుల పాఠశాలలో ఎలా చేర్పించాలి అనే విషయం తల్లిదండ్రులకు తెలియనప్పుడు వారికి అందుబాటులో ఏసిఓ మరియు ఏజీవోలు అందుబాటులో ఉండే విధంగా చూసుకుంటామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా విశ్వనాథం జన్మదినాన్ని ఘనంగా నిర్వహించి పేద విద్యార్థుల బాల బాలికల 60 మంది తల్లిదండ్రులకు దుస్తులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దామాల పెద్దబాబు ఏసిఓ కోటయ్య ఏజీవో సమర్పణ రావు బాలబాలికల తల్లిదండ్రులు భారీ స్థాయిలో పాల్గొన్నారు

దేవస్థానం గేటుకు రూ.25 వేల విరాళం

విశాలాంధ్ర-గంపలగూడెం : మండలంలోని పెనుగొలను మెట్ట గుట్ట శ్రీశ్రీశ్రీ శేషాచల శ్రీనివాస స్వామి దేవాలయము నందు మెయిన్ గేటు ఏర్పాటు చేయుటకు తెలంగాణ రాష్ట్రం, ఖమ్మం జిల్లా, మధిరకు చెందిన గారపాటి. శివకుమార్, భవాని దంపతుల కుమార్తె గారపాటి .నికిత శ్రీ 25వేల16 రూపాయలను విరాళంగా శనివారం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జొన్నల. ప్రతాపరెడ్డి, చావలి. రామరాజు, శిరీష వాణి , సుగుణ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నాయకులు పృథ్వీరాజ్ ఆకస్మిక మృతి

-శ్రద్ధాంజలి ఘటించిన సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు -నేడు అంత్యక్రియలు

విశాలాంధ్ర-విజయవాడ : సీపీఐ విద్యాధరపురం 38వ డివిజన్ శాఖ పార్టీ సభ్యులు మోపిదేవి పృథ్వీరాజ్ (రాజు) (72)శనివారం ఆకస్మికంగా మృతి చెందారు. గత నెల రోజులుగా అనారోగ్యానికి గురైన ఆయన తన ఇంటి వద్ద చనిపోయారు. ఆయనకు భార్యా, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. పృథ్వీరాజ్ భౌతికకాయాన్ని ఆయన కుమారుని ఇంటి వద్ద ఉంచారు. పృథ్వీరాజ్ వృత్తి రీత్యా హెూమియో వైద్యం చేసేవారు. కుమ్మరపాలెం సెంటర్ లోని పార్టీ కార్యాలయం రోజువారి నిర్వహణలో ఆఫీసులోనే పార్టీ నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉండేవారు. ఆయన మరణ వార్త తెలియగానే సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు కుమారుని ఇంటికి వెళ్లి భౌతికయానికి పులమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. కోటేశ్వరరావు వెంట స్థానిక పార్టీ నాయకులు కోటా రాంబాబు, నడకుదుటి వెంకటేశ్వరరావు, చిక్కుళ్ళ నాంచారమ్మ, తదితరులు నివాళులర్పించారు. ఆదివారం ఉదయం రామ్‌మందిరం కుమ్మరవీధుల వద్ద గల కుమారుని ఇంటి వద్ద నుండి అంతిమయాత్ర జరుగుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు.

దేవాలయాల చరిత్ర తెలపటమే లక్ష్యం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో ఉన్న దేవాలయాల స్థితిగతులు,వాటి చరిత్రతో ఆటు గుడికి సంబంధించిన బంగారం,ధనం,భూమి వంటి విషయాలను అధ్యాయనం చేయటానికి వంద గుడుల బండారం భక్త చైతన్య యాత్ర (ధనం, బంగారం, భూమి)ను చేట్టామని సినీ గేయ రచయిత,కవి జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు తెలిపారు. శనివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపీలోని సుమారుగా ముఖ్యమైన 100 దేవాలయాలు ఈ నెల6 నుండి సందర్శిస్తున్నామన్నారు. దానిలో భాగంగానే కృష్ణాజిల్లాలోని శ్రీకాకుళం,ఆంధ్ర మహావిష్ణు క్షేత్రం మోపిదేవి,నడకుదురు, కల్లేపల్లి, ఘంటసాల, ఐలూరు, యనమలకుదురు, దేవాలయాలను సందర్శించామని ఇవి స్కంధపురాణాలలో ఉన్నాయని ప్రస్తుతం వాటి దుస్థితి చూసి చాలా భాదగా ఉందన్నారు. అర్చకులు గుళ్లలో పనిచేసే సిబ్బంది గురించి ఈ దేవాలయల కోసం స్థితి గతుల కోసం అధ్యయనం చేస్తున్నామని, గుడికి సంబంధించి ఎంత బంగారం, ధనం,ఎన్ని ఎకరాలు భూమి ఉందని ,తెలుసుకొని ప్రజలకు, ప్రభుత్వనికి తెలుపుతామని అన్నారు. దీని వలన అద్భుతమైన మార్పు కలుగుతుంది అని అన్నారు. రాష్ట్రంలో ప్రత్యేకంగా తెలుగు భాషాభివృద్ధి జరగాలన్నారు.అలాగే చలనచిత్ర పరిశ్రమ కూడా ఏపీకి రావాలని, మద్రాసు నుండి ఏపీకి చలనచిత్ర పరిశ్రమ వచ్చిందని, అప్పుడు ఏపీ అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందన్నారు. ఏపీ చెందిన వారు నిర్మాతలు గాను, దర్శకులుగాను, కథ రచితంగాను మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. దాంతో చెన్నై నుంచి హైదరాబాద్‌కి తరలివచ్చారన్నారు. ప్రధాన చానల్స్ లో తెలంగాణ యాంకర్స్ ఉంటున్నారని తెలంగాణ యాస లోనే వార్తలు చదువుతున్నారని, మనము ఆ వార్తలు వింటున్నాము. మన రాష్ట్రంలో సినీ పరిశ్రమ ఉంటే మన రాష్ట్రంలో ఉన్న ఐదు ప్రాంతాలలో ఉన్న యాసలలో సినిమాలు తీయచ్చని అన్నారు. రాష్ట్రలో పరిశ్రమలు లేవని,అభివృద్ధి చెందలేదని అంటున్నారని, ప్రభుత్వమే వాటిన ఆహ్వానించాలని అందుకు సినిమాటోగ్రఫీ మంత్రి చొరవ తీసుకోవాలన్నారు. నందిగామ దగ్గర ఉన్న గరికపాడు లో 100 ఎకరాలతో సినీ స్టూడియో కట్టాలని అప్పుడు రెండు రాష్ట్రాలకి దగ్గరగా ఉంటుందని, ప్రభుత్వ స్థలాల్లో కట్టాలని, రాష్ట్ర ప్రభుత్వమే ఓటిటి ప్లాట్‌ఫామ్ పెట్టాలని, ఫిలిం ఇన్స్టిట్యూట్ ఏర్పాటు చేయాలన్నారు. భూమి ఇస్తే వచ్చేవారు ఉన్నారని, కళా రంగాన్ని ప్రోత్సహించాలన్నారు. ఐటీ కంపెనీలు కూడా రావాలని, అప్పుడే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని అన్నారు ఈ సమావేశంలో డా.పిటిజివిరంగాచార్యులు, శ్రీరంగపురం అవధానుల విజయ్ కుమార్ బాబు పాల్గొన్నారు.

బాలాజీకి సన్మానం

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కృష్ణాజిల్లా బ్రాంచ్ చైర్మన్ తోట శ్రీరంగ సత్య బాలాజీని ఘనంగా సన్మానించారు. ఇటీవల మిచాంగ్ తుఫాన్‌తో నష్టపోయిన బాధితులకు రిలీఫ్ సామాగ్రి పంపిణీకి వెలుతున్న తరుణంలో శనివారం అవనిగడ్డ మండల శాఖ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అవనిగడ్డ శాఖ చైర్మన్ వంగర శేషగిరిరావు, జిల్లా చైర్మన్‌ని దుసాలువాతో ఘనంగా సత్కరించారు. జిల్లా కోసాధికారి కొండపల్లి రామబాలాజీ, కార్యదర్శి బవిరి శంకరనాథ్, జీవితకాల సభ్యులు కోడూరు శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ నాగాయలంక మండలంలోని ఎదురుమొండి దీవులలో నష్టపోయిన తుఫాన్ భాదితులకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రిలీఫ్ సామాగ్రిని పంచడం అభినందనీయం అని సత్యబాలాజీని సన్మానించారు.

దేశంలో 1000వ రెస్టారెంట్‌ను ప్రారంభించిన కేఎఫ్‌సి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలో మొట్టమొదటి కేఎఫ్‌సి రెస్టారెంట్‌ను 1995లో ప్రారంభించినప్పటి నుంచి, బ్రాండ్ దేశంలో లోతుగా వేళ్లు నాటుకుంది. అందరినీ కలుపుకుని వెళుతూ సమానమైన, స్థిరమైన వ్యాపార పద్ధతులను వృద్ధి చేసుకుంటూ, అత్యుత్తమ నాణ్యత ప్రమాణాలు ఉన్న ఆహారాన్ని అందించడానికి కట్టుబడి ఉంది. భారతదేశంతో వృద్ధి చెందుతూ ఎదగాలనే తన నమ్మకానికి అనుగుణంగా కేఎఫ్‌సి దేశంలో తన 1000వ రెస్టారెంట్‌ను ప్రారంభించింది. ఇది 25 ఏళ్లకు పైగా కంపెనీ చేసిన ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయి. దశాబ్దాలుగా, కెఎఫ్‌సి మారుతున్న వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా అత్యుత్తమంగా అభివృద్ధి చెందింది.

ఎన్ఎస్ఈ జాబితాలో 5 శాతానికే మహిళా సీఈఓలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): నిధులను అందచేసే ప్రముఖ సంస్థ ఎడెల్‌గివ్ ఫౌండేషన్, ఫైనాన్స్, ఎకనామిక్స్ లో మహిళలకు నాయకత్వం వహించే మార్గాలపై ఒక అధ్యయనాన్ని విడుదల చేసింది. భారతదేశంలో మహిళా నాయకత్వ బాధ్యతల్లో నెమ్మదిగా కలుగుతున్న పురోగతిని నివేదిక తెలియచేసింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో జాబితా చేయబడిన రెండువేల కంపెనీల్లో కేవలం 100 కంపెనీలు మాత్రమే మహిళా సీఈఓలను కలిగి ఉన్నాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రఖ్యాత జర్నలిస్టు ఫాయే డిసౌజా, షమిక రవి, ప్రధానమంత్రికి ఆర్థిక సలహా మండలి, భారత ప్రభుత్వం, మధ్య అనధికార సంభాషణ ఉంది. విస్తృతమైన ద్వితీయ పరిశోధనతో పాటు, ఈ సమగ్ర అధ్యయనం పరిశ్రమలలోని సీనియర్ ఫైనాన్స్ పాత్రల్లో 55 మంది మహిళా నిపుణులతో విస్తృతమైన ఇంటర్వ్యూలను చేర్చింది. తమ వృత్తిపరమైన వృద్ధిని పెంపొందించడానికి విస్తృత మద్దతు, వ్యవస్థల అవసరాన్ని ప్రతిబింబిస్తూ, కార్యాలయంలోని సవాళ్లతో ప్రత్యక్ష అనుభవం ఉన్న మహిళా నాయకుల నుండి విలువైన, అత్యంత విలువైన స్థాయిల అభిప్రాయాల సమాచారాన్ని ఈ అధ్యయనం అందిస్తుంది.

అభివృద్ధికి 'దూరం'గా నున్నకాలనీ!

విశాలాంధ్ర-విజయవాడ : విజయవాడ రూరల్ మండలం పరిధిలోని నున్న గ్రామంలోని కాలనీలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. విజయవాడలో జనాభా పెరుగుదల కారణంగా శివారు గ్రామాల్లోని ఆవాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. నున్న గ్రామంలో ఎలాంటి మౌలిక వసతులు లేకపోయినా త్వరలో అభివృద్ధి చెందుతుందిలే అనే భావంతో ఇబ్బందులు పడుతూనే జీవనం సాగిస్తున్నారు. అయితే గ్రామంలోని శివారు ప్రాంతాలలో కొత్తగా వెంచర్లు వేయటం, అపార్టుమెంట్లు నిర్మాణం జరుగుతుంది. వీటికి అనుమతులు ఇస్తున్న ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించటం లేదు. గ్రామంలో రక్షిత మంచి సౌకర్యం సరిగా లేదు. శివారు ప్రాంతంలో మంచినీరు లభించదు. త్రాగటానికైనా, వాడుకోవటానికైనా నీటిని కొనుక్కొవాల్సింది. కొన్ని అపార్టుమెంట్ల వాళ్లు త్రాగటానికి ఆర్ఓ ప్లాంట్‌లు ఏర్పాటు చేసుకున్నారు. విజయవాడకు దగ్గరగా ఉండే పవర్‌గ్రిడ్ ప్రాంతంలోని కాలనీకి కనీసం పేరు కూడా లేదు. దిక్కులేని కాలనీగా మిగిలింది. ఈ ప్రాంతంలో సుమారు 150 కుటుంబాలు నివాళముంటున్నాయి. ఈ ప్రాంతాన్ని గుర్తించేందుకు పేరు లేదు. ఆ కాలనీకి రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీరు పైపులైన్, పారిశుద్ధ్యం విధానం లేదు. ఈ ప్రాంతంలో విషపురుగులు సంచరిస్తున్నాయని అనేక సార్లు వినతి పత్రాలు ఇవ్వగా వీధిదీపాలు ఏర్పాటు చేశారు. అవికూడా అక్కడక్కడ వెలగవు. బస్సులు, ఆటోల కోసం రోడ్డుపై ప్రధాన రోడ్డువైపుకు లైటు లేకపోవటంతో బస్సుల, ఆటోల కోసం రాత్రివేళ్ల నిలుచున్న వారు కనపడక వాహనదారులు మీదకి దూసుకురావటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని హడలిపోతున్నారు. విద్యుత్ తీగలు చెట్లకు రాసుకుపోతున్నాయని విద్యుత్ శాఖ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన స్పందించటం లేదు. వారిపైకి వాహనాలువారు మౌలిక సౌకర్యాలు లేకపోవటంతో ఇక్కడకు వచ్చిన వారు ఇళ్లు వదిలేసి వెళ్లిపోతున్నారు. కొత్త ఇళ్లు కట్టుకుందాం అనుకునే వారు రావటానికి జంకుతున్నారు. ఈ కాలనీ వాసులు బస్సులు ఎక్కాలంటే పవర్‌గ్రిడ్ జంక్షన్‌కు వరకు నడవాల్సి ఉంది. నూజివీడు ప్రధాన రహదారి నుంచి కాలనీలోకి వెళ్లే దారి గుంతమయంగా మారింది. తరచూ ద్విచక్రవాహన దారులు అదుపుతప్పి గాయపడుతున్నారు. ఇటీవల సైకిల్‌పై వెళుతున్న వృద్ధుడు గుంతలో పడటంతో తీవ్రగాయాలై చికిత్స పొందుతున్నాడు.బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం, హైటెన్షన్ లైన్‌ల నిర్మాణం కోసం పొక్లెయిన్‌లతో పాటు ఇతర భారీ వాహనాలు తిరగటంతో ఉన్న రోడ్డు పూర్తిగా ధ్వంసమైయింది. ఈ నేపథ్యంలో కాలనీ వాసులు ఆయా వాహనాలు తమ ప్రాంతంలోకి రాకుండా వేరే మార్గంలో వెళ్లాలని అడ్డుకున్న సంఘటనలు ఉన్నాయి. కాలనీ సమీపంలో మెయిన్ రోడ్డు వద్ద రిక్వెస్ట్ బస్టాప్ కూడా పెట్టటం లేదు. ఇంతే కాకుండా మామిడికాయ పాకల వద్ద అసాంఘిక శక్తులు ఉంటాయనే భయంతో ఇటువైపు కన్నెత్తి చూడటం లేదు. ఇక్కడ ఉన్న కాలనీకి దగ్గరలోనే విజయవాడ పశ్చిమ బైపాస్ రోడ్డు నిర్మాణం జరుగుతుంది. ఊరికి దూరంగా ఉండటంతో పంచాయితీ అధికారులు దృష్టి పెట్టటం లేదు. పన్నులు వసూలు చేయటానికి ఆరు నెలల ముందే నోటీసులు ఇచ్చి ముక్కుపిండి వసూలు చేస్తున్న పంచాయితీ కనీస సౌకర్యాలు కల్పించటంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల పవర్ గ్రిడ్ కూడలి కూడా ఇరుకుగా మారుతుంది. మూడు రోడ్ల జంక్షన్ కావటంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది. కొద్దిపాటి వర్షానికే ఈ ప్రాంతంలో మోకాళ్లలోతు నీళ్లు నిలిచిపోతాయి. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా పవర్‌గ్రిడ్ జంక్షన్‌ను విస్తరించి అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. ఇక్కడ ఉన్న కాలనీలకు పేర్లు సూచిస్తూ బోర్డులు ఏర్పాటు చేయాలి. కనీస వసతులు కల్పిస్తే అత్యంత వేగంగా అభివృద్ధి చెందే అవకాశం ఉన్న ప్రాంతం కావటంతో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

సెంట్రల్ జోన్ బాడ్మింటన్ టోర్నీలో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల మండలం పరిటాల సమీపం లోని అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు జె.యన్.టి.యు కాకినాడ నిర్వహించిన సెంట్రల్ జోన్ బాడ్మింటన్ పోటీలలో తృతీయ బహుమతి కైవసం చేసుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డా ఎం యమ్.శశిధర్ తెలియ చేసారు. ఏలూరు సర్ సి ఆర్ రెడ్డి కళాశాల వేదిక గా, జె.యన్.టి.యు కాకినాడ నిర్వహించిన సెంట్రల్ జోన్ బాడ్మింటన్ పోటీలలో మొత్తం 5 జిల్లాల నుండి 35 టీమ్స్ పోటీ పడగా, అమ్రిత సాయి బాడ్మింటన్ జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి యూనివర్సిటీ స్థాయి లో సత్తా చాటటం గర్వ కారణం అని కళాశాల సెక్రటరీ & కరస్పాండెంట్ శ్రీ కె. రామ్మోహన రావు తెలియ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల లో విద్యార్థులకు అకాడమిక్స్ తో పాటు క్రీడల లో కూడా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని , దీని ఫలితంగా అద్భుత విజయాలు సాధించటం తో పాటు యూనివర్సిటీ స్థాయి లో రాణిస్తున్నామని తెలిపారు. విజయం సాధించిన బాడ్మింటన్ టీం విద్యార్థులను సెక్రటరీ & కరస్పాండెంట్ శ్రీ కె. రామ్మోహన రావు, ప్రిన్సిపాల్ డా ఎం యమ్.శశిధర్, అకాడమిక్ డైరెక్టర్ డా ఎం పి. చిరంజీవి, ఫీజికల్ డైరెక్టర్స్ పి.శ్రీనివాస రావు, పి. శివ రామ కృష్ణ, అన్ని విభాగాల అధిపతులు అభినందించారు.

SUMMONS

IN THE COURT OF THE ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT JAGGAIAHPETA

O.S. No. 70 of 2023

Between:-
Bojja Kalavathi.... **Plaintiff**
and
Bojja Venkatanarayana & 5 others. ... **Defendants.**

Defendant No.3:-

Bojja Ravi Kumar son of Satyanarayana, Hindu, aged about 40 years, Properties, Door No.6-450/3, Seetharamapuram, Jaggaiahpeta-521175, N.T.R.District.

Whereas the plaintiff has instituted a suit against you, the plaint mentioned relief vide plaint copy attached herewith, you are hereby summoned to appear in the Court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some other person able to answer all such questions on the **27th day of December-2023 at 10-30 O'clock** in the forenoon answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of defense.
Take noticed that, in default of your appearance on the day before mentioned, the suit will be heard and determined in your absence.

//By order of Hon'ble Court//

B. Venkata Ramaiah.
Advocate for plaintiff. Jaggaiahpeta-521175. N.T.R. District. A.P.